రైతులందరికీ రుణమాఫీ చేయాలి

కురవి, ఆగస్టు 20 : అర్హత ఉన్న రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం కురవి మండల కార్యాలయంలో నాగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేవలం 50శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, అధికారులు స్పందించి అర్హులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మలేడి కోటయ్య, జంగం ఉప్పలయ్య, ఎస్కే మల్సూర్, కట్ల కృష్ణయ్య, మాలోత్ కిషన్, పోతుగంటి మల్లయ్య, తగరం తిరుపతి, కొర్ని రాములు, చల్లగుల్ల మల్లయ్య, శ్రీనివాస్, జ్యోతిబసు, వీరేందర్ పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి, ఆగస్టు 20: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరుతూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునిగంటి మోహన్, బండి శ్రీను, చారి, వెంకన్న, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు హామీన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పానుగోటి @పానుగంటి చంద్రయ్య,** S/o: రాములు, **వయస్సు:** 46సం॥లు, **వృత్తి:**హాలీ, **నివాసం:** ఇ.నెం. 6-1-119/17, విక్రమ్‌నగర్ కాలనీ, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద హామీన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: మున్సిపాలిటీ మహబూబాబాద్ మండలం, మండల పరిషత్తు మహబూబాబాద్ జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ జిల్లా, రిజిస్ట్రారు, వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల మహబూబాబాద్ పట్టణములోని మున్సిపల్ డోర్ నెం. 6-1-119/17 నకు సంబంధించిన ఆర్‌సిసి (RCC) గృహము నిర్మిత విస్తీర్ణము :621.90 చ॥పీట్లు, **డాక్యుమెంట్ నెం. 458/2024,** గృహముతో సహా మొత్తం విస్తీర్ణము : 118.90 చ॥గ॥ సమము : 99.41 చ॥మీ॥ ఇందులో కరెంట్ మీటరు, నల్లా కనెక్షన్ సౌకర్యం గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** ప్రతి గ్రామీణ గృహము, **పడమర :** కుమార్ గృహము, **ఉత్తరము :** మున్సిపల్ రోడ్డు, **దక్షిణము :** గిరిబాబు గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

కేసముద్రం, ఆగస్టు 20 : మండలంలోని మూలస్తంభం వద్ద ద్విచక్ర వాహనాలు అదుపు తప్పి పడిపోవడంతో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. కేసముద్రం నుంచి తొర్రూరుకు వెళ్లే ప్రధాన రహదారిపై మూలస్తంభం వద్ద ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారి తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి బైక్‌పై వెళ్తున్న నలుగురు గంత వద్ద అదుపు తప్పి పడిపోవడంతో గాయాలయ్యాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
తొర్రూర్ శాఖ (15511)
ఇ.నం. 12-222/2, మెయిన్ రోడ్, వెంకటేశ్వర థియేటర్ సమీపాన, తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా-506163

డిమాండ్ నోటీసు

దిగువ వారికి: రుణగ్రహీత: శ్రీ రెబెల్లి సాంబశివ తండ్రి ఆర్.యాదగిరి, ఇ.నం. 13-60/3/డి, సాయినగర్, తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా-506163, **కో-అప్లికెంట్: శ్రీమతి రెబెల్లి జ్యోతి, భర్త సాంబశివ,** ఇ.నం. 13-60/3/డి, సాయినగర్, తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా-506163, **హామీదారు: శ్రీ నర్సుతి బాబూరావు తండ్రి గోపాలరావు,** ఇ.నెం.10-41/4(3), జంగాల వీధి, తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా-506163.

సర్/మేడమ్,

విషయం: ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్షన్ నోటీసు-మా నుండి మీరు శ్రీ రెబెల్లి సాంబశివ, HLPGN (155130100083930) వినియోగించుకున్న రుణ సదుపాయాలకు సంబంధించి-NPAగా వర్గీకరించబడింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తొర్రూర్ శాఖ (15511)తో మీ ఖాతా నం. **155130100083930** బకాయిలు/వాయిదాలు/వడ్డీ తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున 26.07.2021 నాటికి NPA ఖాతాగా వర్గీకరించబడిందని మీకు తెలియజేయడమైనది. సదరు తేదీనాటికి దిగువ చూపిన ప్రకారం మీ అకౌంట్స్‌లో బకాయి మొత్తం **రూ. 17,03,657/- (పదిహేడు లక్షల మూడు వేల ఆరు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) వడ్డీ మరియు ఇతర చార్జీలు మినహా.**

పరిమితి స్వభావం	పరిమితి మొత్తం(రూ. లక్షల్లో)	బకాయి మొత్తం (రూ.లో)
HLPGN (155130100083930)	రూ.15,00,000/-	రూ.17,03,657/-

పలుమార్లు మేము డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలోగల రుణ బకాయి నిమిత్తం ఏ విధమైన మొత్తాన్ని మీరు చెల్లించలేదు మరియు మీరు మీ బకాయిలను చెల్లించలేదు.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం నెలవారీ వాయిదాలతో సాలీనా 10.65% రేట్ వంతున వడ్డీతో పాటుగా **రూ. 17,03,657/- (పదిహేడు లక్షల మూడు వేల ఆరు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) +క్లోజర్ తేదీ వరకు చార్జీచేయని వడ్డీ+ ఇతర చార్జీల** మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని వినియోగించడం ద్వారా బ్యాంక్ పేరున మీ ద్వారా కల్పించబడిన దిగువ తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

ఆస్తుల వివరణ: శ్రీ రెబెల్లి సాంబశివ తండ్రి యాదగిరి పేరున, 109.79 చ.గజాల భూమి, మనోహరబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, తొర్రూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సాయినగర్, ఇ.నెం.13-60/3డి వద్ద గల, నివాస భూమి మరియు భవనం EM, **సరిహద్దులు: తూర్పు:** GP రోడ్, **పశ్చిమం:** టి.వెంకటేశ్వర్లు ఇల్లు, **ఉత్తరం:** తూర్నాటి లక్ష్మి ఇల్లు (జాయింట్ వాల్), **దక్షిణం:** కిన్నెర సురేష్ ఇల్లు (జాయింట్ వాల్).

1) ఒక వేళ 60 రోజుల్లోగా బకాయిలను చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు ఒక వేళ ఈ చట్టం క్రింద తన హక్కులన్నింటినీ బ్యాంక్ వినియోగించుకున్న తర్వాత కూడా సెక్యూర్డ్ ఆస్తుల యొక్క విక్రయ లావాదేవీల ద్వారా పూర్తి రుణ బకాయి వసూలు కాని యెడల, మీ నుండి మిగిలిన మొత్తం యొక్క రికవరీ కొరకు న్యాయస్థానం/డెట్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీపై మేము తగిన విధంగా చట్టబద్ధమైన చర్యను చేపట్టడం జరుగుతుంది.

2) చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారని గమనించాల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది. ఈ సెక్షన్ యొక్క ఏదేని ఉల్లంఘన తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని గమనించగలరు.

3) చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనల క్రింద, సెక్యూర్డ్ ఆస్తుల విక్రయం లేదా ఆస్సైన్‌మెంట్, లీజు రూపంలో బదిలీ చేయుట కొరకు ప్రైవేట్ /ట్రేడ్ లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్ల కోరడం లేదా బహిరంగ వేలం కోసం, ప్రకటన ప్రచురణ తేదీకి ముందు ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే భరించబడిన ఖర్చులు మరియు చార్జీలు, వ్యయాలన్నింటితో కలుపుకొని బ్యాంక్ బకాయిలు చెల్లించుట ద్వారా మీకు సెక్యూర్డ్ ఆస్తుల విమోచన హక్కు లభిస్తుందని గమనించగలరు.

తేది: 31.07.2024,
ప్రదేశం: తొర్రూర్
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

నర్సింహులపేట రైతు వేదిక వద్ద ధర్నా

నర్సింహులపేట, ఆగస్టు 20: ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని రైతువేదిక వద్ద రైతులు ధర్నా చేశారు. రుణమాఫీ ఎందుకు కాలేదంటూ రైతులు ఏవోతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా సీపీఎం, కేవీపీఎస్ నాయకులు గునిగంటి మోహన్, మందుల యాకూబ్ మాట్లాడుతూ పంట రుణమాఫీపై కాంగ్రెస్ సర్కార్ ఆంక్షలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణాలు మాఫీ చేయాలన్నారు. రైతుబంధు నిలిపివేశారని, పంట రుణం ఉన్న ప్రతి రైతుకు బ్యాంకు రుణంతో సంబంధం లేకుండా రూ. 2లక్షలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

నర్సింహులపేట రైతు వేదిక వద్ద ధర్నా చేస్తున్న రైతులు

రోజూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నాం..

మహబూబాబాద్ రూరల్ : రుణమాఫీ కాక ప్రతి రోజూ ప్రభుత్వ ఆఫీసులు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నామని కురవి మండలానికి చెందిన హథీరాం, బోజ్యా, ధర్మ, మహేందర్, కిషన్, రంగన్న, రవి అన్నారు. మంగళవారం వారు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద అధికారుల కోసం పడిగాపులు గాచా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తమ మండలంలో రూ.20వేలు, రూ.60వేలు, రూ.లక్ష రుణం తీసుకున్న చాలా మంది రైతులకు ఇంకా రుణ మాఫీ కాలేదన్నారు. వ్యవసాయ అధికారులను అడిగితే.. బ్యాంకులకు వెళ్లమంటున్నారని, బ్యాంకులకు వెళితే వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లమని తిప్పుతున్నారని ఆవేదన చెందుతున్నారు.

విద్యుత్ మోటర్ల చోరీ నిందితుల అరెస్టు

19 మోటర్లు, రూ. 70వేల నగదు, మూడు వాహనాలు స్వాధీనం

డోర్నకల్, ఆగస్టు 20 : విద్యుత్ మోటర్ల చోరీకి పాల్పడుతున్న ఆరుగురిని డోర్నకల్ పోలీసులు అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మంగళవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ నిందితుల వివరాలు వెల్లడించారు. ఎస్పీ కథనం ప్రకారం.. డోర్నకల్ ఎస్సీ బీస్సీ కాలనీ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద పెట్రోలింగ్ చేస్తున్న సీఐ భూక్యా రాజేశ్, ఎస్సై వంశీధర్‌ను చూసి ఓ వాహనంలో వెళ్తున్న కొందరు పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. నిందితుల నుంచి రెండు విద్యుత్ మోటర్లు, రెండు స్కూటీలు, ఓ వాహనం, రూ. 70వేల నగదు, ఏ5 నిందితుడు తేజావత్ జవహర్‌లాల్ ఇంటి వద్ద ఉన్న 17 విద్యుత్ మోటర్లను స్వాధీనం చేసుకున్నారు. వీరబోయిన ముత్యాలు (చెరువు కట్ట బజారు, మామిళ్ల గూడెం, ఖమ్మం), కొట్టే గణేశ్(మామిళ్లగూడెం, ఖమ్మం), తేజావత్ సదర్‌లాల్ (మామిళ్లగూ డెం, ఖమ్మం) , మొగిలి నాగరాజు (రఘునాథపాలెం), ఇస్లావత్ సిద్ధు(గానుకపాడు, చంద్రుగొండ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), తేజావత్ జవహర్‌లాల్ (రఘునాథ పాలెం, ఖమ్మం జిల్లా) నిందితులను అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉన్నారు. నిందితులను పట్టుకున్న సీఐ రాజేశ్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఏఎస్సై కోటేశ్వరావు, కానిస్టేబుల్ సైదులు, కోటేశ్వరావు, సోమేశ్వరావు వెంకట నారాయణ, శ్రావణ్‌కు రివార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుప తి, సీఐ భూక్యా రాజేశ్, ఎస్సై వంశీధర్ పాల్గొన్నారు.

డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌లో నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

సార్.. ఉచిత కరెంటు ఇవ్వండి..

ఎంపీడీవో ఆఫీస్ వద్ద వృద్ధుల ఆవేదన

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 20 : 'సార్ మా ఇండ్లకు ఉచిత విద్యుత్ ఇప్పించండి' అంటూ మండలంలోని ముడుపుగల్ గ్రామానికి చెందిన బండ పిచ్చమ్మ, కందాల గంగమ్మ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ వద్ద వారు మాట్లాడుతూ.. రేషన్, ఆధార్, కరెంట్ మీటర్ నంబర్‌తో ప్రజాపాలనలో దరఖాస్తు చేశామన్నారు. తమ గ్రామంలో కొంత మందికి మాత్రమే జీరో బిల్లు ఇస్తున్నారని అన్నారు. తమకు కూడా తెల్ల రేషన్ కార్డ్ ఉన్నా నెలకు రూ.300 కరెంట్ బిల్లు వస్తుందని, జీరో బిల్లు రావడం లేదని ఆవేదన చెందారు. కరెంటోళ్లను అడిగితే ఎంపీడీవో ఆఫీస్‌లో అడగాలని చెబుతున్నారని అన్నారు. ఇక్కడ కంప్యూటర్‌లో చూస్తే తమ మీటర్‌పై వేరే వాళ్లకు ఉచిత బిల్లు వస్తుందని, దీనిని సరి చేసే ఆప్షన్ మా దగ్గర లేదని అధికారులు చెబుతున్నారని ఆవేదన చెందారు. తాము వృద్ధులమని, ఆఫీసుల చుట్టూ తిరగలేమని, ప్రభుత్వం స్పందించి ఉచిత విద్యుత్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఉచిత విద్యుత్ బిల్లు కోసం ఎదురు చూస్తున్న వృద్ధులు

ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 20 : ప్రభుత్వం ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ అన్నారు. మంగళవారం కంబాలపల్లి, ఈదులపూసపల్లి, జమాండ్లపల్లి జడ్పీ పాఠశాల్లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే 50శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్లెం వెంకటరెడ్డి, రామోజీనాయక్, ఉమాదేవి, హాల్యానాయక్, శంకర్, నాగరాజు, సుజాత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దొనకొండలో కొండచిలువ హతం

దంతాలపల్లి, ఆగస్టు 20: మండలంలోని దొనకొండలో మంగళవారం రైతులు కొండచిలువను చంపేశారు. గ్రామానికి చెందిన రైతు వీరబోయిన యాదయ్య పెసరు చేనును మిషన్‌తో కోయిస్తుండగా పది అడుగుల కొండచిలువ కనిపించింది. చుట్ట పక్కల రైతులు కర్రలతో చంపేశారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగిఉండాలి

నెల్లికుదురు, ఆగస్టు 20 : సమస్యలు తలెత్తినప్పుడు మహిళలు, యువతులు, బాలికలు షీ టీమ్‌లను సంప్రదించాలని తొర్రూరు డీఎస్పీ సురేశ్ సూచించారు. మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో మంగళవారం మహిళల భద్రత, సైబర్ నేరాలు, ట్రాఫిక్, మత్తు పదార్థాల నివారణపై మహిళలు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..ఆపద సమయంలో మహిళలు డయల్ 100, షీ టీమ్ ఫోన్ నంబర్లు 8712656935, 7901142009లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో నెల్లికుదురు ఎస్సై రమేశ్‌బాబు, సైబర్ క్రైం సీఐ జగదీశ్, షీ టీం ఎస్సై సునంద పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

తొర్రూరు, ఆగస్టు 20: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించే భారత్‌బంద్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేశ్, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఈదునూరి ప్రసాద్ కోరారు. మంగళవారం వారు డివిజన్ కేంద్రంలో మాట్లాడుతూ.. అన్నదమ్ములా కలిసి ఉన్న దళితులను స్వార్థ రాజకీయాల కోసం వర్గీకరణ పేరుతో విభజించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షుడు అనపర్తి నాగేశ్, బీఎస్పీ మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ కరాటేలో గోల్డ్ మెడల్స్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 20 : పట్టణంలోని హోలీ వర్డ్స్ హైస్కూల్‌లో చదువుతున్న 7వ తరగతి విద్యార్థిని మదిహపిర్దోస్, 4వ తరగతి చదువుతున్న మిన్హా పిర్దోస్‌కు భువనగిరిలో జరిగిన జాతీయస్థాయిలో కరాటే పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయశ్రీ తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెడల్స్ సాధించిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

నెల్లికుదురు, ఆగస్టు 20 : జిల్లాలో విషజ్వరాలు ప్రబలుతున్నందున హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. ఈ నెల 22న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్లను స్థానిక విశ్రాంతి భవనంలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముంజంపల్లి వీరన్న, బండపల్లి వెంకటేశ్వర్లు, జక్కుల యాకయ్య,. పల్లెల పాపారావు, ఈర్ల వెంకన్న, రమేశ్ పాల్గొన్నారు.

పాత నేరస్తులకు కౌన్సిలింగ్

మరిపెడ, ఆగస్టు 20 : మరిపెడ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం రాత్రి పలు గ్రామాలకు చెందిన పాత నేరస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రెడ్యా పుట్టిన రోజు వేడుకలు

చిన్నగూడూరు, ఆగస్టు 20 : డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పుట్టిన రోజు వేడుకలను మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. రెడ్యాతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపాయి. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్‌రావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మరిపెడ మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు అరుణ, శారద రెడ్యానాయక్‌ను సన్మానించారు.

రెడ్యాకు శుభాకాంక్షలు తెలుపుతున్న కవిత

బాధితుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

గార్ల, ఆగస్టు 20: పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆదేశించారు. మంగళవారం ఆయన గార్ల పోలీసుస్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని, 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి, సీఐ భూక్యా రవి కుమార్, ఎస్సై జీనత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక మృతికి కారణమైన వ్యక్తి అరెస్టు

నర్సింహులపేట, ఆగస్టు 20: ప్రేమ పేరుతో బాలికను వేధించి, ఆమె మృతికి కారణమైన వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. మంగళవారం తొర్రూరలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ సురేశ్ వివరాలు వెల్లడించారు. డీఎస్పీ కథనం ప్రకారం.. మండలంలోని తండాకు చెందిన బాలికను ఖమ్మం జిల్లాకు చెందిన సాయి ఫోన్‌లో వేధించాడు. దీంతో మనస్తాపం చెందిన బాలిక ఈ నెల 15న కలుపుమందు తాగింది. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ ఈ నెల 18న మృతి చెందింది. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై సురేశ్ కేసు నమోదు చేశారు. బాలిక ఆత్మహత్యకు కారణమైన సాయిపై పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ తెలిపారు.

సాయి అరెస్టు చూపిస్తున్న తొర్రూరు డీఎస్పీ

గుంతలు పూడ్పించిన ఎస్సై

నెల్లికుదురు, ఆగస్టు 20 : శాంతి భద్రతలతోపాటు సామాజిక సేవ కార్యక్రమాల్లోనూ ఎస్సై రమేశ్ బాబు పాలుపంచుకుంటున్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ షెల్టర్, అంబేద్కర్ సెంటర్‌లోని నెల్లికుదురు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై గుంతలు పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఎస్సై రమేశ్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని క్రషర్ కంకరతో ఆ గుంతలను పూడ్చివేయించారు.

ఈదులకుంట తండాలో ఘనంగా తీజ్

తొర్రూరు, ఆగస్టు 20: తీజ్ వేడుకలను మండలంలోని వెలికట్ట శివారు ఈదులకుంట తండాలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు నీళ్లు పోసి పెంచిన తీజ్ మొక్కల బుట్టలను తండావాసులు చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తండావాసులు రామచందర్‌నాయక్, బానోత్ తేజానాయక్, భిక్షం, రవి, నెహ్రూ, సంతోష్, రాములు, రమేశ్, వెంకన్న, సుధాకర్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

కొత్తగూడ, ఆగస్టు 20 : కొత్తగూడ మండలంలో పెండింగ్‌లో ఉన్న రహదారుల పనులను త్వరగా పూర్తి చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు వాసం సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో అసంపూర్తిగా ఉన్న పలు రోడ్లను పరిశీలించి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో రోడ్ల స్థితి దారుణంగా ఉందని, అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో రహదారుల పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జాడి సారయ్య, వాస మునీందర్,యాకయ్య, బానోత్ హరిలాల్, శరత్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం తగదు

మరిపెడ : పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జడ్పీ సీఈవో నర్మద హెచ్చరించారు. మంగళవారం ఆమె ఆనేపురం ఉమ్మడి జీపీ పరిధిలోని గ్రామాలు, తండాలను పరిశీలించారు. ఓటరు లిస్టులో తప్పులను సరి చేయాలని బీఎల్వోలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, సూపరింటెండెంట్ యాకూబ్ పాల్గొన్నారు.

మొగిలిచర్ల వాసికి ప్రతిష్టాత్మక అవార్డు

కురవి, ఆగస్టు 20 : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ సోమవారం నిర్వహించిన పోటీల్లో కురవి మండల మొగిలిచర్ల వాసి ఎర్రబోయిన శంకర్‌కు అవార్డు దక్కింది. ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించగా, సుమారు 850 మంది ఫొటోగ్రాఫర్లు తీసిన ఫొటోలు వచ్చాయి. బ్లాక్ అండ్ వైట్, కలర్ నేచర్, జర్నలిజం, ట్రావెల్, నేచురల్, ట్రావెల్ విభాగాల్లో పోటీ జరగగా, శంకర్ ముంబాయిలో తీసిన గణేశ్ నిమజ్జనం ఫొటో ట్రావెల్ విభాగంలో బెస్ట్ ఫొటోగా అవార్డును దక్కించుకుంది. అవనిగడ్డ శాసనసభ్యుడు బుద్ధ ప్రసాద్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న ఫొటోగ్రాఫర్ శంకర్

దొంగతనం కేసులో ఒకరికి మూడేండ్ల జైలు

చిన్నగూడూరు, ఆగస్టు 20 : దొంగతనం కేసులో ఒకరికి మూడేండ్ల జైలు శిక్షపడినట్లు మరిపెడ ఎస్సై